


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, పోలీసు కమిషనర్

నేడు ప్రజాపాలన దినోత్సవం

- కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్‌రెడ్డి

నిజామాబాద్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్‌రెడ్డి హాజరుకానున్నారు. ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించనున్నారు. అనంతరం ప్రజాపాలన దినోత్సవ సందేశాన్ని ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్యలు పరిశీలించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.


పనులను పర్యవేక్షిస్తున్న డీపీవో శ్రీనివాస్

పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం చేయొద్దు

- డీపీవో శ్రీనివాస్

ఇందల్వాయి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం దృశ్యం పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం చేయొద్దని పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను, కంపోస్ట్ షెడ్‌ను పరిశీలించారు. వర్షాలతో దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా చూడాలని, పారిశుధ్య పనులు చేపట్టి ఎక్కడి మురికి నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రతీరోజు దోమల మందు పిచికారీ చేయాలని సూచించారు. తాగు నీరు శుభ్రంగా ఉండేలా చూడాలని క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాల కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి 8

ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్ల గడువు పెంపు 7

రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

- నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న దాశరథి
- జిల్లా జైలు బొందల గడ్డగా ప్రసిద్ధి
- నేడు తెలంగాణ విమోచన దినోత్సవం



విమోచన పోరులో వీరులెందరో..


మానిక్‌రెడ్డి బెల్లాల్ — నల్ల రుక్మారెడ్డి


నగరంలోని గాంధీచౌక్‌లో ఉన్న హైదరాబాద్ సంస్థాన పోరాట అమరవీరుల స్థూపం

నిజామాబాద్,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే తెలంగాణ ప్రాంతానికి మాత్రం నిరంకుశ నిజాంపాలన నుంచి 1948 సెప్టెంబర్ 17న విముక్తి లభించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దేశమంతా స్వేచ్ఛావాయువులు పీలుస్తున్న సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో మాత్రం నిజాంతో ఎంతోమంది వీరోచిత పోరాటంలో అమరులయ్యారు. అందులో జిల్లాకు చెందిన అనేక మంది నిజాం నవాబుపై పోరాటం చేశారు. 700 మందికి పైగా వీరులు నిజాంతో పోరాడి అమరులయ్యారు. రజాకార్లకు వ్యతిరేకంగా జిల్లాకు చెందిన అనేక మంది అనేక రకాలుగా పోరాటంలో భాగస్వాములయ్యారు. కొంత మంది సాహిత్య రచనలతో ప్రజలను చైతన్యవంతులను చేస్తే మరికొంత మంది కర్రసాము, కరాటే, తదితర యుద్ధవిద్యల్లో శిక్షణ ఇచ్చారు. ఓ నిజాము పిశాచమా కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగెలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ నిజామాబాద్ ఖిల్లా జైలు గోడలపై దాశరథి కృష్ణమాచార్యులు బొగ్గుతో రాశారు. నల్ల నర్సింహారెడ్డి తెలంగాణ విమోచన పోరాటంలో వీరోచితంగా పోరాడాడు. అదేవిధంగా బెల్లాల్ మానిక్‌రెడ్డి, త్రయంబకరావు పాటక్, మామిడి నర్సారెడ్డి, గంగారాం మిఠాయి, గోపాల్‌రెడ్డి లోక, రాధాకృష్ణ మోదాని, సర్దార్ ప్రేమ్ సింగ్, సర్దార్ వామన్‌సింగ్, దత్తోపంత్‌నాయక్, దత్తాత్రేయరావు, తమ్మి రాములు ఇలా అనేకమంది ఆ పోరాటంలో వీరమరణం పొందారు.

ఖిల్లా జైలు బొందల గడ్డగా పిలుపు

నిజామాబాద్ ఖిల్లా ప్రాంతంలోని జైలును రాజకీయ ఖైదీల బొందల గడ్డగా పిలిచేవారు. విమోచన పోరాటంలో పోరాడిన యోధులను అనేక చిత్రహింసలకు గురి (మిగతా 8వ పేజీలో)


దాశరథి కృష్ణమాచార్యులు ఉన్న జైలు గది

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

నిజామాబాద్‌కల్చరల్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్లు కాసర్ల నరేష్, ప్రవీణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అర్హులని, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు పోటీలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ కవులైన బొమ్మెర పోతన్న, దాశరథి కృష్ణమాచార్య, వట్టి కోట ఆల్వార్‌స్వామి, వానమామలై వరదాచార్యులు, సురవరం ప్రతాప్‌రెడ్డి, సామల సదాశివ, భోగజుంగయ్య, పాకాల యశోధారెడ్డి, కాళోజి నారాయణరావు, డాక్టర్ సి.నారాయణరెడ్డి కవులపై వ్యాసరచన పోటీ ఉంటుందని తెలిపారు. జిల్లాస్థాయిలో 50మంది వ్యాసాల నుంచి ఐదుగురిని ఎంపికచేసి రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9441406252, 7989575257 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆర్మూర్‌లో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీరు


ఇంట్లో వర్షపు నీరు

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్‌లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షానికి కొత్తబస్టాండ్, యోగేశ్వర్ కాలనీ కమన్, మామిడిపల్లి చౌరస్తా వద్ద భారీగా నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. 2గంటల పాటు సుమారు 2కిలో మీటర్ల పొడవున వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. యోగేశ్వర కాలనీ వీధినెం.1లోని ఇళ్లలోకి వర్షపు నీరింది. ప్రతీ వర్షకాలం నీటితో అవస్థలు పడుతున్నామని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి డ్రైనేజీల ద్వారా నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

22ఏ రిజిస్టర్ సమీకరణ పురోగతిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- ప్రతీ అంశం రికార్డు పరంగా ఉండాలి
- వాస్తవ సమాచారాన్నే ప్రదర్శించాలి
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

సాలూర,సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): 22ఏ రిజిస్టర్ సమీకరణ పురోగతిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సాలూర కార్యాలయ తహసీల్దార్, మండలస్థాయి అధికారులను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ బోధన్, బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో కలిసి సాలూర తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి మండల అధికారులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో సమీక్షించారు. విధి నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సూచనలు, సలహాలు చేశారు. ప్రతీ అంశాన్ని రికార్డు పరంగా చూపాలని చెప్పారు. వాస్తవ సమాచారాన్నే ప్రదర్శించాలన్నారు. సంక్షిప్త లక్ష్యంతో ఉండాలని సూచించారు. కంట్రోల్ టేబుల్ రిపోర్ట్, ఎలక్ట్రోరల్ స్టాటస్టిక్స్ రిపోర్ట్‌లను సమయానికి సిద్ధం చేసి ఉంచాలని ఆదేశించారు. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలన్నారు. నివేదికలు పునపరిశీలన ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఫిర్యాదుల రూపంలో వచ్చిన ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకటికి రెండుసార్లు పున:పరిశీలన చేసి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ శశిభూషణ్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు జూనియర్ నెట్‌బాల్ ఎంపికలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జూనియర్ నెట్‌బాల్ ఎంపికలు బుధవారం నిర్వహిస్తున్నట్లు నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు వెంకటేశ్వర్‌రావు, రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు మార్చి 31, 2007 తర్వాత జన్మించినవారు ఉండాలని తెలిపారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రాలు వెంటతెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 10గంటల వరకు జెడ్పీహెచ్‌ఎస్ తిర్మన్‌పల్లి పాఠశాల మైదానానికి చేరుకోవాలని తెలిపారు.


ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కల్నల్

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

- 12వ బెటాలియన్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్
- గిరిరాజ్ కళాశాలలో ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కల్నల్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అమరుల త్యాగాలు చిరస్మరణీయమని 12వ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల మైదానంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లిబరేషన్ డే ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ హైదరాబాద్ లిబరేషన్ డే ఫొటోఎగ్జిబిషన్‌తో నేటి యువతకు చరిత్రను తెలుసుకునే అవకాశం దొరుకుతుందని అన్నారు. అనంతరం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్‌పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌లో నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రాంజీగోండు, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాడి (మిగతా 8వ పేజీలో)

యూరియా కోసం రైతుల పడిగాపులు


- సరిపడా యూరియా రాక రైతుల ఆందోళన


మంచిప్ప ఎరువుల గోదాం వద్ద గుమిగూడిన రైతులు

మోపాల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): రైతుల యూరియా కష్టాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. మండలంలోని బాడ్సి ప్రాథమిక సహకార సంఘం సొసైటీ పరిధిలో 13 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సొసైటీకి సరిపడా యూరియాను అధికారులు సరఫరా చేయడంలో జాప్యం చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం బాడ్సి సొసైటీ పరిధిలో ఉన్న మంచిప్ప ఎరువు గోదాంకు 310 బస్తాల యూరియా వచ్చిందని తెలియడంతో చుట్టుపక్కల రైతులు గోదాం వద్ద గుమిగూడారు. నేను ముందంటే నేను ముందంటూ రైతులు పోటీపడ్డారు. రైతులను ఆపడానికి అక్కడున్న సొసైటీ సిబ్బంది కూడా ఏమి చేయలేక పోయారు. ఉన్నతాధికారులు రైతులకు సరిపడేంత యూరియాను పంపించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బాడ్సి సొసైటీ పరిధిలో ఉన్న మంచిప్ప, బాడ్సి, ముదక్‌పల్లి, కులాస్‌పూర్ గ్రామాలలో ఎరువుల గోదాంలను నిర్మించి అక్కడే రైతులకు కావాల్సినఎరువుల బస్తాలను సరఫరా చేస్తున్నారు. ఈ సొసైటీ పరిధిలో పెద్ద మొత్తంలో రైతులు ఉండటంతో సరఫరాలో జాప్యం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి ఒకటి లేదా రెండు ఎరువుల (మిగతా 8వ పేజీలో)

ఎస్సారెస్పీకి లక్షా 58వేల ఇన్‌ఫ్లో

- 36 వరద గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల


ప్రాజెక్టు నుంచి గోదావరిలోకి విడుదల అవుతున్న నీరు

మెండోర, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): ఎస్సీరెస్పీకి లక్షా 58వేల ఇన్‌ఫ్లో వస్తోందని ప్రాజెక్టు ఈఈ చక్రపాణి మంగళవారం తెలిపారు. దీంతో ప్రాజెక్టు 36 వరద గేట్లు ఎత్తి గోదావరిలోకి 2లక్షల 32వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి లక్షా 58 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండటంతో 36 వరద గేట్ల ద్వారా నీటిని గోదావరిలోకివిడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు (మిగతా 8వ పేజీలో)

కందకుర్తికి పెరిగిన వరద

రెంజల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కందకుర్తి గోదావరికి వరద ఉధృతి పెరిగింది. గతరెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతోపాటు ఎగువ మహారాష్ట్రలో అధిక వర్షాలు కురియడంతో గైక్వాడ్, విష్ణుపురి నుంచి అధిక వరద రావడంతో త్రివేణి సంగమ క్షేత్రానికి వరద ఉధృతి భారీగా పెరిగింది. భారీ వర్షాలకు వరద ఉధృతి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. గోదావరి పరిసరా ప్రాంతాలకు పశువుల కాపర్లు, జాలర్లు అటువైపుగా వెళ్లరాదని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ సూచించారు.


మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

సహకార బ్యాంకులు రైతుల మేలు కోసం పనిచేయాలి

- రైతులకు డ్రోన్లు, నానో యూరియా అందించాలి
- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రైతులకు మేలు చేసేందుకు ఏర్పాటుచేసిన సహకార బ్యాంకులు రైతులకు ఉపయోగపడేలా పనిచేయాలని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని జిల్లాసహకార బ్యాంకును ఆయన సందర్శించారు. డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లావాదేవీలను బ్యాంకు అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. వంద ఏళ్లకంటే ముందే రైతులకు లాభం చేయాలనే ఉద్దేశ్యంతో సహకార బ్యాంకును ఏర్పాటుచేశారని సహకార సంఘాలు ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ వారు అభివృద్ధి చెందేలా సహకరించాలన్నారు. రైతులు క్షేమంగా ఉంటేనే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గతంలో పనిచేసిన ప్రతినిధులతో బ్యాంకు నష్టాల్లోకి వెళితే ఇప్పుడున్న కార్యవర్గం, అధికారులు కలిసి 17శాతం నష్టాల్లో ఉన్న బ్యాంకును 10 శాతానికి తెచ్చారని ఇది అభినందనీయమన్నారు. రైతులు యూరియాను అధికంగా వాడి భూములను పాడు చేస్తున్నారని, అలా కాకుండా ఇఫ్కో ద్వారా నానో యూరియాను రైతులు వాడేలా ప్రోత్సహించాలన్నారు. సహకార బ్యాంకుల ద్వారా డ్రోన్‌లను కొనుగోలు చేసి రైతులకు నానో యూరియాను అందించేలా ప్రయత్నం చేయాలన్నారు. కూరగాయల సాగును పెంచాలని రైతులు కూడా నకిలీవిత్తనాలు, నకిలీఎరువుల వైపు వెళ్లకుండా అధికారులు ప్రచారం నిర్వహించాలన్నారు. రైతులు లేనిచోట బ్యాంకులను తగ్గించాలన్నారు. యూరియా అధికంగా వాడటంతో పంటలు కూడా విషపూరితమవుతున్నాయని అన్నారు. రైతులు వరి కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని మొక్కజొన్న, ఇతర అంతర పంటలను వేయాలన్నారు. ఆయిల్ పామ్ పంట వైపు రైతులు మొగ్గుచూపాలని ఆ పంటలో అంతర పంటలు కూడా వేసుకోవచ్చన్నారు. యూరియా ఇతర జిల్లాలకు వెళ్తున్నట్లు తెలుస్తోందని, దీన్ని కట్టడి చేయాలని అన్నారు. ఇప్పటికే జిల్లాకు 78వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా 71వేల మెట్రిక్ టన్నులు వచ్చిందని పంపిణీ కూడా చేశామన్నారు. మిగిలిన కోటా కూడా త్వరలోనే వస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. సమీక్షలో రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశవేణు, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, వివిధ సొసైటీల చైర్మన్‌లు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

బైక్ చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు



నిందితులతో డిచ్‌పల్లి సీఐ వినోద్‌కుమార్, ఎస్సై

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): బైక్‌కు చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు డిచ్‌పల్లి సీఐ వినోద్ కుమార్, స్థానిక ఎస్సై ఎండీ మాలిక్ రహ్మాన్ తెలిపారు. మంగళవారం డిచ్‌పల్లి సీఐ వినోద్ కుమార్, స్థానిక ఎస్సై ఎండి మాలిక్ రహ్మాన్ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జక్రాన్‌పల్లి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో గత నెల 18న జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన ఎం. కార్తీక్ బైక్‌ను అక్కడ ఉంచి పనుల నిమిత్తం వెళ్లారు. దీన్ని గమనించిన ఇద్దరు నిందితులు బైక్ ను చోరీ చేసుకుని తీసుకెళ్లారని తెలిపారు. మంగళవారం గాంధీ నగర్ వద్ద పోలీస్ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమాన స్పదంగా కనిపించడంతో వారిని పట్టుకుని వారివద్ద ఉన్న బైక్‌ను చూడగా గత నెల 18న ఈ బైక్‌ను దొంగతనం చేసుకుని పారిపోయామని నిందితులు తెలిపారని వారు తెలిపారు. బైక్ చోరీ చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ, ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మెట్‌పల్లి వాసి మృతి



పురుషోత్తం (ఫైల్)

మోర్తాడ్,సెప్టెంబరు,16(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని తాటికొండ పురుషోత్తం (59) అక్కడికక్కడే మృతిచెందాడని ఎస్సై రాము తెలిపారు. మెట్‌పల్లికి చెందిన పురుషోత్తం సోమవారం నిర్మల్ నుంచి షిఫ్ట్ కారులో మెట్‌పల్లికి వెళ్తుండగా మోర్తాడ్‌లో డివైడర్‌ను ఢీకొనడంతో పురుషోత్తం అక్కడిక్కడే మృతి చెందాడని, డ్రైవర్ శేఖర్ కారును అజాగ్రత్తగా, అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదం జరిగిందని ఎస్సై తెలిపారు. డ్రైవర్ శేఖర్‌కు గాయాలయ్యాయని ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. పురుషోత్తం భార్య తాటికొండ కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాము తెలిపారు

మోర్తాడ్‌లో మహిళ అదృశ్యం

మోర్తాడ్ , సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): మోర్తాడ్‌కు చెందిన కామని పద్మావతి అనే మహిళ కనిపించడం లేదని ఎస్సై రాము తెలిపారు. పద్మావతి గత కొద్ది కాలంగా మానసిక పరిస్థితి సరిగా లేక బాధపడు తున్నారని మంగళవారం ఉదయం ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆమె భర్త పురుషోత్తం ఫిర్యాదు చేశాడని ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

బోధన్, సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీల కారణంగా పాత బోధన్‌లోని బీటీ నగర్, జలాల్ బుకారి ఏరియాల్లో ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ అధికారులు తెలిపారు. కావున పట్టణ ప్రజలు సహకరించాలన్నారు.

మంజీరాలో యువకుడు గల్లంతు



చాకలి ప్రవీణ్ (ఫైల్)

నిజాంసాగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువ మంజీరా (నాగమడుగు)లో 30 సంవత్సరాల యువకుడు మంగళవారం నీటిలో గల్లంతయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన చాకలి ప్రవీణ్ 35 సంవ త్సరాలు మంగళవారం ఉదయం అత్తగారిల్లుకు వచ్చి తిరిగి వెళ్లేందుకు నాగమడుగు వద్దకు వచ్చి ఈత కొడుతూ అవతలిగడ్డకు చేరుకుంటానని గుడ్డలిప్పి నీటిలో వెళుతుండగా ప్రమాదవస్తు నీటిలో మునిగి మృతి చెందాడు. ప్రవీణ్ మృతదేహం వెలికి తీసేందుకు రిస్క్ టీం బోటు ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం సాయంత్రం వరకు మృత దేహం లభించలేదు. మృతుడికి భార్య సునీత, పది సంవత్సరాల కుమా ర్తె, ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ప్రవీణ్ తండ్రి ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపు ఉన్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

ఆల్ప్రాజోలం పట్టివేత

మోపాల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆల్ప్రాజోలం అమ్ముతున్న ఇద్దరిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై ఆరీఫ్ తెలిపారు. మంగళవారం గుండారం గ్రామంలో ఆల్ప్రాజోలం ఉందన్న పక్క సమాచారంతో అశోక్, రమేష్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 600 గ్రాముల ఆల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. ఉదయం 8గంటల ప్రాంతంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా 108 ద్వారా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. వెంటనే పరిశీలించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అతని వయస్సు సుమారు 50-55 సంవత్సరాలు ఉండవచ్చని తెలిపారు. అతని ఒంటిపై బూడిద రంగు చొక్కా, నలుపురంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. జేబులో ఎటువంటి ఆధారాలు తొరకలేదని ఎవరైనా తెలిసిన వారు ఉన్నటయితే 8712659714 నెంబర్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

రైతులు సోలార్ పవర్ పై దృష్టి సారించాలి

ఆర్మూర్ , సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో విద్యుత్ ఉత్పత్తికి వనరులు తగ్గిపోతున్న సమయంలో సమస్య పరిష్కారానికి సూర్యశక్తి సోలార్ పవర్ పై రైతులు దృష్టి సారించాని ట్రాన్స్‌కో ఏఈ మనీషా అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో మంగళవారం సోలార్ పవర్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ మట్లాడుతూ.. సోలార్ పవర్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, కాలుష్యం లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని ఒక్కసారి పెట్టుబడి పెడితే 25 ఏళ్ల పాటు విద్యుత్ బిల్లులు గణనీయంగా తగ్గుతాయన్నారు. లైన్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌నాయక్, విడిసి అధ్యక్షుడు కుంట గంగారెడ్డి, గురడి రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు కల్లెం నర్సారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెర్కిట్ గంగారెడ్డి, ఆలూర్ నారాయణ రెడ్డి, రుక్మారెడ్డి, దినేష్ ప్రతాప్‌గౌడ్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి పాఠశాల క్రీడోత్సవాలు

ఆర్మూర్, సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల 69వ ఎస్‌జీఎఫ్ అంతర్ పాఠశాలల క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆటల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌లో జడ్పీహెచ్‌ఎస్ ఆలూర్ ప్రథమ, జడ్పీహెచ్‌ఎస్ కల్లెడి ద్వితీయ, జడ్పీహెచ్‌ఎస్ మిర్ధాపల్లి పాఠశాల తృతీయ స్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో గంగాధర్, ఆర్మూర్ ఎస్సై రాము, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడుమోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాడిచెరువుకు హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల నీటి విడుదల



బషీరాబాద్ కాడిచెరువుకు డీసీ ద్వారా కొనసాగుతున్న చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతలనీరు

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 16: (ఆంధ్రజ్యోతి) మండలంలోని బషీరాబాద్ కాడి చెరువుకు ఎట్టకేలకు చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల నీటి విడుదల మంగళవారం నుంచి ప్రారంభమయ్యింది. 'కార్తెలు దాటిన కనికరించని భారీ వర్షాలకు నిండని చెరువులు' అన్న కథనానికి స్పందించిన అధికారులు మండలంలోనే అతిపెద్ద చెరువు బషీరాబాద్ కాడి చెరువుకు చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం నీటిని విడుదల చేశారు. వీడీసీ సభ్యులు డీసీ వద్ద పూజలు చేశారు. భారీ వర్షాలు లేక మండ లంలోనే అతిపెద్ద చెరువుగా పేరొందిన కాడిచెరువు నిండక పోగా ఆయకట్టు వ్యసాయభూములు సాగుకు నోచుకోలేదు. కనీసం ఎత్తిపోతల నీటితోనైన తమ గ్రామ కాడిచెరువునిండేలా చూడాలని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శివానంద్ ఆధ్వర్యం లో పాలకవర్గ ఎభ్యుడు బాల్కొండ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్‌ను గత రెండు రోజుల క్రితం కలిసి మొరబెట్టుకున్నారు. దీనికి తోడు 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి స్పందించిన సునీల్‌కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి మోర్తాడ్ ముసలమ్మ చెరువు నుంచి ఎత్తిపోతల నీటిని విడుదల చేయించారు. వానలు లేక కాడిచెరువు వెలవెల బో తున్నదని తమగోడు వినిపించిన 'ఆంధ్రజ్యోతి'కి స్పందించి నీటివిడుదల చేయించిన సునీల్ కుమార్, సంబంధిత అధికారులకు వీడీసీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కనీసం నిరంతరాయంగా నీటిసరఫరా జరిగితే కాడిచెరువు నిండి అలుగు పారుతుందని కనీసం 15 రోజులపాటు నీరు వచ్చేలా చూడాలని వీడీసీ సభ్యులు కోరారు.

గౌడ కులస్థుల రాస్తారోకో

ఆర్మూర్,సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలో మంగళవారం జిల్లా గౌడ్ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్థులు రాస్తారోకో నిర్వహించారు. తాళ్లరాంపూర్‌లో గౌడ కులస్థులపై విడిసి ముసుగులో జరిగిన దాడిని ఖండిస్తూ రోడ్డుపై బైఠాయించారు. గౌడ కులస్థులను వేదిస్తున్న విడిసి సభ్యులపై చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు. వివిధ గ్రామాల నుంచి గౌడ కులస్థులు ఆర్మూర్‌కు తరలివచ్చిన గౌడ కులసులు మార్కెట్ కమిటి కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహిం చారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు దేగాం యాదగౌడ్ మాట్లాడుతూ తాళ్ళరాం పూర్‌లో పది నెలల క్రితం ఇదే విధంగా గౌడ కులస్థులను వేధించి జీవనోపాధిని దెబ్బ తీశారని ఆ సమయంలో విడిసిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించి తిరిగి యధా విధిగా ఇటీ వల గౌడ కులస్థులపై దాడికి పాల్పడి వేధించడం అన్యాయమన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గౌడ కులస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులు పాల్గొన్నారు.

ఘనంగా టీచర్స్ డే

ఆర్మూర్ టౌన్ , సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో మంగళవారం టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీచర్లను పట్టుశాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆకుల రాజు, ప్రోగ్రా ఛైర్మన్ ప్రకాష్, శ్రీనివాస్, గోపి కృష్ణ, డీకే రాజేష్, చేపూర్ గణేష్, పోల్కం వేణు, రామకృష్ణ, బాలాజీరావు, పాల్గొన్నారు.

ఘనంగా కోతి దేవుని ఆలయ వార్షికోత్సవాలు

నవీపేట,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం(ఏ)లో మంగళవారం కోతి దేవుని 49వ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న కోతి దేవుని ఆలయ వార్షికోత్సవాలు నిర్వహించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ ఉత్సవాలకు మండలంలోని పలు గ్రామాలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలపై స్పందించిన అధికారులు

● అధికారుల నిర్లక్ష్యంపై డీపీవో ఆగ్రహం
● పలువురికి మెమోలు జారీ



రాణాకలాన్‌లో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీఓ

ఎడపల్లి,సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని పారిశుధ్య సమస్యలపై జిల్లా పంచాయతీ అధికారి స్పందించి పారిశుధ్య సమస్యలపై చర్యలు చేపట్టారు.'ఆంధ్రజ్యోతి'దిన పత్రికలో సోమవారం ఎటుచూసినా చెత్తకుప్పలే అనే శీర్షికతో వచ్చిన కథనానికి డీపీవో స్పందించారు. పారిశుధ్య సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి మెమోలు జారీ చేశారు. ఎడపల్లి ఎంపీఓ మన్మోహన్ శాస్త్రికి మెమో జారీ చేయడంతోపాటు పంచాయతీ కార్యదర్శులను మందలించారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని, లేనిపక్షంలో తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పలు గ్రామాల్లో పారిశుధ్య సమస్యలను పరిష్కరించి తమకు సమా చారం అందించాలని కార్యదర్శులను ఆదేశించారు. దీంతో మంగళ వారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించారు. 'ఆంధ్రజ్యోతి' కథనంతో పలు గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్య సమస్యలకు పరిష్కారం లభించింది. దీంతో ఆయా గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఛలో ఎస్‌పీడీ కార్యాలయం విజయవంతం చేయాలి

నవీపేట,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలను పెంచాలని కోరుతూ ఈ నెల 22న చేపట్టిన ఛలో ఎస్‌పీడీ ఆఫీస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ కోరారు. మంగళవారం మండలంలోని మోకన్‌పల్లి కేజీబీవీ పాఠశాలలో సంబంధిత కార్యక్రమానికి చెందిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కేజీబీవీలలో నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావడం లేదని అన్నారు. నాన్ టీచింగ్ వర్కర్లకు నెలకు రూ26వేల వేతనం చెల్లించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నైట్ డ్యూటీలను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22న హైదరాబాద్‌లోని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆఫీస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రోజా, త్రివేణి, అన్నపూర్ణ, ఉమా, పద్మ, అనిత, లక్ష్మి, సునీత, గౌతమి, సునంద తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

మెండోర, సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యమని నిజామాబాద్ సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ వేదిక ద్వారా వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో విద్యుత్ సమస్యలపై వినియోగదారులు పోస్టు ద్వారా, వాట్సాప్ ద్వారా ఫోరామ్ కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. వినియోగదారులకు ఎలాం టి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులు సూచించారు. ప్రజ ల నుంచి వచ్చిన ఫిర్యదుల ఆధారంగా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని అన్నారు. నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రాజీపడేది లేదన్నారు. విద్యుత్ సరఫరాలో అంత రాయాలు, హెచ్చు తగ్గులు, మీటర్ ఆగిపోవడం, కాలిపోవడం, బిల్లుల సమస్యలు కొత్త సర్వీసులు, అదనపు లోడు ఇవ్వడంలో నిర్లక్ష్యం, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు, ఓవర్ లోడు, కాలిపోవడం, తరలించడం పేజ్ మార్చడం తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. విద్యుత్ వినియోగదా రులు సీజీఆర్ఎఫ్ సేవలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. టెక్నికల్ మెంబర్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ కిషన్, సీజీఆర్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలన

కోటగిరి,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, వివిధ స్థాయిలను బట్టి బిల్లులు చెల్లిస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని సుద్దులం, సుద్దులం తండా, ఎక్లాస్‌పూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఆయా గ్రామాలలో పలు ఇళ్లకు మార్క్ అవుట్ ఇచ్చారు. అనంతరం ఎత్తొండ, యాద్గార్‌పూర్, వల్లభాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో క్యాకప్ప, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

రుద్రూరు,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జేఎన్‌సీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ దగ్గర కోటగిరి లింగవ్వ గత నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి తన ఇల్లు మొత్తం వర్షపు నీరు కురుస్తు ఇబ్బంది పడుతుందని స్థానిక బీజేపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాన్సువాడ బీజేపీ నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ వెంటనే స్పందించి మంగళవారం బాధిత కుటుంబానికి చేయూతనందించారు. ఇంటిపైన కప్పుకోవడానికి తాడిపత్రి, నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు పార్వతి మురళి, రుద్రూర్ మండల అధ్యక్షులు అలపాటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణం రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్లే స్కూల్ తాతయ్య, నానమ్మల సమావేశం

వేల్పూర్, సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన జంగం అర్ల హైదరాబాద్ గచ్చిబౌలిలో చదువుతున్న క్లే పాఠశాల తాతయ్య, నానమ్మల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి జంగం అశోక్ మాట్లాడుతూ పిల్లల చదువు, క్రమశిక్షణ తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాతృమూర్తులు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తువులు అందజేత

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని జక్రాన్‌పల్లి, అర్గుల్‌లో మంగళవారం దాతలు విద్యార్థులకు క్రీడా దుస్తువులను పంపిణీ చేశారు. జక్రాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 85 మంది విద్యార్థులకు నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్, మాజీ సర్పంచ్‌లు కాటిపల్లి నర్సారెడ్డి, బాలకిషన్, వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు చిట్ల శ్యాంసుందర్, ఉపాధ్యాయుడు మాడవేరి రఘు విద్యార్థులకు క్రీడా దుస్తువులను అందజేశారు. అర్గుల్‌లో వీడీసీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు దాత డాక్టర్ ఏనుగు రవీందర్‌రెడ్డి క్రీడా దుస్తువుల కోసం సుమారు రూ. 30వేలు విరాళంగా నగదును అందజేశారు. అర్గుల్ వీడీసీ ఛైర్మన్ రాజేశ్వర్, కోశాధికారి రవీందర్, ప్రధానోపాధ్యాయులు లింగన్న, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు బాక్స్ మైక్‌సెట్ వితరణ

వేల్పూర్, సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రం బీసీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల కు స్థానిక ఫ్రెండ్స్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాక్స్ మైక్‌సెట్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు జాతీయ గీతంను సౌండ్ సిస్టం ద్వారా పాడడానికి సౌకర్యంగా ఉండేందుకు, పిల్లలు వివిధ పాటలపై నృత్యాలు చేయడానికి అవకాశం కల్పించేందుకు తాము విద్యార్థుల కోరిక మేరకు బాక్స్‌మైక్ సెట్ సిస్టంను అందజేయడం జరిగిందని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మీ, ఉపాధ్యాయులు చంద్రకాంత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మొండి అశోక్, నవీన్, మగ్గిడి అశోక్, శేఖర్‌గౌడ్, దినేష్, హరీష్, సతీష్, తేజ, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి టీచర్లకు మూడు రోజుల శిక్షణ

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 16: (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని రైతువేదికలో పోషన్ బి పడాయి బి అనే అంశంపై మూడు మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని స్థానిక తహసీల్దార్ జి.ప్రసాద్ సీడీపీవో స్వర్ణలత మంగళవారం ప్రారంభంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ శిక్షణ వల్ల సెంటర్లకు వచ్చే 0 నుండి6 సంవత్సరాల వయస్సుగల పిల్లల మానసికశక్తి, శారీకకశక్తి, మేధోశక్తి పెరుగుతుంద మూడు రోజుల శిక్షణలో ఈవిసయమై ఆవగాహన పెంచుకుని పిల్లలకు బోధించాలని అన్నారు. శిక్షణ శిబిరంలో ఏసిడిపివో జ్ఞానేశ్వరి, ఏపిఎం గోపు కిరణ్ కు మార్ కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండలాల సూపర్‌వైజర్‌లు గంగహంస, మంజూల, సరస్వతి శిక్షణనివ్వగా ఆయా మండలాల ఆంగన్‌వాడి టీచర్ల సంఘం అధ్యకురాల్లు దేవగంగు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అలుగు అందాలు అదరహో

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 16: (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనసముందర్ చెరువు సోమవారం అర్ధరాత్రి నుంచి అలుగు పారుతుంది. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు సమీపంలోని గుట్టలపై నుండి జారిన వర్షపునీరు గ్రామ చెరువుకు చేరడంతో అలుగు పారుతుందని గ్రామస్తులు తెలిపారు. భారీ వర్షాలు లేక చెరువులో నీరు చేరకపోవడంతో ఆందోలనకు గురైన ఆ గ్రామ రైతులు సోమవారం తెల్లవారుజాము నుండి అలుగు పారుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యంగానైనా అలుగుపారిందని ఇక పంటలకు డోకాలేదని రైతులు అంటున్నారు. ఇదిలా ఉండగా కోనసముందర్ చెరువు అలుగు పారుతండడంతో బషీరాబాద్ కాడిచెరువుకు ఒక వైపునుండి చౌట్‌పల్లి హన్మంత్ రెడ్డి ఎత్తిపోతలపథకం నీరు వస్తుండగా మరోవైపునుండి కోనసముందర్ అలుగుపారి కాడిచెరువుకు చేరుతుండడంతో బషీరాబాద్ గ్రామరైతులు ఆనందపడిపోతున్నారు.



అలుగు పారుతున్న కోనసముందర్ చెరువు

యూరియా కోసం ఎగబడ్డ రైతులు



సొసైటీ ముందు గుమిగూడిన అన్నదాతలు

భీమ్‌గల్,సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద రైతులు యూరియా కోసం ఎగబడ్డారు. యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులు మంగళవారం సొసైటీకి యూరియా వచ్చిందని తెలుసుకున్న మండలంలోని అన్ని గ్రామాల రైతులు యూరియా కోసం వ్యవసాయ శాఖ కార్యాలయం తరలివచ్చి టోకెన్లు, యూరియా కోసం సొసైటీ గోదాం వద్ద ఎగబడ్డారు. ఈసందర్భంగా పోలీసులు బందోబస్తు మధ్య యూరియాను రైతులకు అందజేశారు. మండలంలో ఈ సీజన్‌లో 32580 ఎకరాల్లో పంట సాగుచేయగా ఇందుకు 4500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. ఇప్పటి వరకు 4310 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది. మరో 190 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉంది.మంగళవారం భీమ్‌గల్ మండలానికి 900 యూరియా బస్తాలు వచ్చాయని ప్రతీ రైతుకు యూరియా అందజేయబడుతుందని రైతులు ఆందోళన చెందవద్దని ఏవో లావణ్య తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

వేల్పూర్,సెప్టెంబరు,16(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామ ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్థానిక వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చ్‌ఫాస్ట్ దుస్తువులను మంగళవారం అందజేశారు. ఈ 17, 18, 19న జరుగనున్న మండల స్థాయి క్రీడా పోటీలలో మార్చ్‌ఫాస్ట్ చేసేందుకు గాను రూ. 20వేలు గల దస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ మారుతి, గంగారెడ్డి, సతీష్, గడ్డం లింబారెడ్డి, బ్యాంక్ సాయిలు, అంక్సాపూర్ మల్లేష్, విఠల్ బాల్‌రెడ్డి, చేపూర్ సంతోష్, ముత్యం, గుడాల అరు ణ్, మాజీ ఎంపీటీసీ రవి, ఫోటో స్టూడియో బాబు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు, పెన్నుల అందజేత

నవీపేట,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): జన వికాస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులతో పాటు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. పాఠశాలలో చదివే 35మంది విద్యార్థులకు సంబంధిత వస్తువులను అందజేశారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో జన వికాస్ సేవ సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, సూరిబాబు, గంధం రాజేష్, లోకం నర్సయ్య, సాయి కుమార్ గౌడ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు భూమయ్య, ప్రధాన కార్యదర్శి శివకుమార్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సంతోష్, గ్రంథపాలకుడు సందీప్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫర్హత్ తదితరులు పాల్గొన్నారు.

జంతు ప్రేమికుల ఫిర్యాదు మేరకు విచారణ

బోధన్,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): జంతు ప్రేమికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. బోధన్ మండలంలోని పెంటాఖుర్దు గ్రామంలో కుక్కలను చంపి వేశారని ఫిర్యాదు అందిందన్నారు. జంతు ప్రేమికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఆయన తెలిపారు. కుక్కలను చంపడం నేరమని విచారణ అనంతరం వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

కబ్జా భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

రుద్రూరు,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): రుద్రూర్ మండలంలోని చిక్కడ్‌పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 202/6లో 1-12 గుంటల భూమి మా గ్రామ చెరువు కట్టకు సంబంధించిందని, ఈ ప్రభుత్వ భూమిని అక్బర్‌నగర్ గ్రామానికి చెందిన చిలపల్లి అనుంబాయి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరుతూ మంగళవారం చిక్కడ్‌పల్లి గ్రామ వీడీసీ సభ్యులు రుద్రూర్ తహసీల్దార్ తారాబాయికి వినతిపత్రం అందజేశారు. సర్వే చేసి విచారణ చేపట్టాలని కోరారు.

యూరియా అందుబాటులో ఉంచాలని ధర్నా

ఎడపల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని కోరుతూ మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ రైతులు వరినాట్లు వేసిన వరిపంట పొట్ట దశలో ఉందని వరిపంటకు యూరియా అవసరం ఇపుడు ఉక్కువగా ఉంటుందని రైతులకు యూరియాను అందుబాటులో ఉంచి యూరియా కొరతను నివారించాలని, వర్షాలకు పంటలు దెబ్బతిన్న ఏరియాలో సర్వే నిర్వహించి నష్ట పరిహారం అందించాలని, కొత్తవారికి పెన్షన్‌లు ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్ దత్తాత్రికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.

ట్రస్మా ఆర్మూర్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక

వేల్పూర్ , సెప్టెంబరు, 16(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో మంగళవారం ట్రస్మ ఆర్మూర్ డివిజన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ట్రస్మ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ రాజు గుజరాతి అధ్యక్షతన ఆర్మూర్ డివిజన్ ట్రస్మ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ ట్రస్మ అధ్యక్షుడిగా బొద్దుల చక్రపాణి(జక్రాన్‌పల్లి సర్వతి స్కూల్ కరస్పాం డెండ్), ప్రధాన కార్యదర్శిగా మంద ప్రభాకర్(పడిగెల్ భానుస్కూల్), కోశాధికారిగా పీరీ గంగాధర్(భీమ్‌గల్‌లో శారద ఆశ్రమం)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ తమ ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చుల రమేష్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

యాజమాన్య ఉపాధ్యాయులకు శిక్షణ

ముప్కాల్, సెప్టెంబరు, 16 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని యాజమాన్య ప్రధానోపాధ్యాయులకు దివ్యాంగులైన విద్యార్థులను గుర్తించి ప్రశస్థ యాప్‌లో నమోదు చేయడం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రశస్థ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థుల సమాచారం పొందుపర్చాలని ఈ శిక్షణలో తెలిపారు. 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారాలను చూపేందుకు ఈ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీ ఉపాధ్యాయుడు ప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు 16: (ఆంధ్రజ్యోతి)మండలంలోని కోనసమందర్ గ్రామానికి చెందిన గోపు వెంకటేశ్వర్ రావు (స్వామి) ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అందజేయగా మంగళవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బట్టు సతీష్, గట్టు హన్మాండ్లు, చెంగల్ల నర్సయ్య, పోతుగంటి తిరుపతి, నజీమ్ తదితరులు పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీలో
జిల్లాకు మొండిచేయి



గత ఏడాది నిజాంసాగర్‌లో చేపపిల్లలను విడుదల చేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు (ఫైల్)

- ప్రభుత్వం తీరుపై మత్స్యకారుల ఆగ్రహం
- జిల్లాను ఆన్‌లైన్ టెండర్లలో ఖరారు చేయని ప్రభుత్వం
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో చేపపిల్లల పంపిణీ ఇక లేనట్లేనా?
- తొమ్మిదేళ్లుగా కొనసాగిన ఉచిత చేపపిల్లల పంపణీ పథకం
- చేపపిల్లల పంపిణీ లేక నిరాశ చెందుతున్న మత్స్య కార్మికులు

నిజాంసాగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఏడాది జిల్లాలోని నీటి వనరులతో పాటు నిజాంసాగర్ కౌలాస్ సంగీతం రిజర్వాయర్‌లలో చేప పిల్లల పంపిణీ పథకం అమలు లేనట్లేనని మత్స్య కార్మికులు ప్రశ్నిస్తున్నారు. 2025-202 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 778 చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ఏడాది టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాల్సిన ప్రభుత్వం యంత్రాంగం నేరుగా కామారెడ్డి జిల్లాకు మొండి చేయి చూపారు. రాష్ట్రంలో 28 జిల్లాలకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఈనెల 13వ తేది నుంచి టెండర్ల ప్రక్రియకు ఖరారు చేసింది. కాని కామారెడ్డి జిల్లా పుట్టిన రోజు ప్రక్రియ ఖరారు చేయకపోవడంతో జిల్లా మత్స్య కారులు నిరాశకు గురయ్యారు. గత ఏడాది జిల్లాలో కోటి 38 లక్షల చేప పిల్లను నీటి వనరుల్లో విడుదల చేసింది. కోటి 38 లక్షల చేప పిల్లలకు గాను కోటి 13లక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది. చేప పిల్లల పంపిణీ చేసే కాంట్రాక్టర్ టెండర్ దాఖలు చేసి చేజెక్కించుకున్నారు. 2022-2023 సంవత్సరం నుంచి 2024-25 జిల్లాలో చేప పిల్లలను పంపిణీ చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఈ జిల్లా పేరిట టెండర్లను దాఖలు చేసేందుకు ముందుకు రాకపోయారు. జిల్లాలో గత ఏడాది కోటి 38 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయడంతో జల వనరుల్లో 3630 మెట్రిక్ టన్నులు చేపలు ఉత్పత్తి అయినట్లు అధికారులు వెల్లడించారు. మత్స్యకారుల ఉద్ధరణ కోసం ప్రభుత్వాలు ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని తొమ్మిది ఏళ్ళుగా చేపడుతూనేవచ్చింది. జిల్లాలోని 227 మత్స్యసహకార సంఘాలు 155 మహిళా మత్స్య మార్కెటింగ్ సహకార సంఘం, జిల్లా మత్స్య సహకార సంఘాలు ఈ సంఘాలలో 13,894 మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఘాలలో ఉన్న సభ్యులు జిల్లాలోని 778 చెరువుల్లో చేపలు వేటాడి జీవన భృతిని పొందుతున్నారు. గతనాలుగు సంవత్సరాలుగా ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం సజావుగా జరగడం లేదు. మత్స్య శాఖ టెండర్లు పొందిన సదరు కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో నిరాశకు గురయ్యారు. ఈ ఏడాది జిల్లాను ఉచిత చేప పిల్లల పంపిణీ అమలు చేయడంలో ప్రభుత్వం సవతి ప్రేమ అవలంబిస్తుందని మత్స్య కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈ పథకం 2016-2017 సంవత్సరంలో సజావుగా కొనసాగింది. 2023నుంచి 2025 వరకు చేప పిల్లల పంపిణీ పథకం ఆలస్యంగా కొనసాగింది. దీంతో టెండర్లు వచ్చేది ఎక్కించుకున్న కాంట్రాక్టర్లు నియమ నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంభించారని విమర్శలు తలెత్తాయి. జిల్లాకు ఇక ఉచిత చేప పిల్లలపంపిణీ పథకం లేనట్లేనని మత్స్య కార్మికులు వాపోతున్నారు.



నీలకంఠేశ్వర ఆలయంలో హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

ఆలయాల్లో హుండీ లెక్కింపు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నీలకంఠేశ్వర ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమానికి సహాయ కమిషనర్ విజయరామారావు హాజరయ్యారు. హుండీలో రూ.3,35,909 ఆదాయం చేకూరింది. ఆదాయంలో రూ.2,93,120 నగదు రూపంలో రాగా, రూ.42,789 నాణెల రూపంలో వచ్చింది. దేవాదాయశాఖ కార్యనిర్వాహణ అధికారి శ్రీరాంరవీందర్ గుప్త, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సిరిగిర తిరుపతి, కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులున్నారు.

మాధవనగర్ సాయిబాబా హుండీ లెక్కింపు..

మాధవనగర్ సాయిబాబా దేవాలయ హుండీని దేవాదాయ శాఖ అధికారులు ఆలయ సిబ్బంది లెక్కించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షకురాలు కమల పర్యవేక్షణలో లెక్కించిన హుండీ లెక్కింపులో 2లక్షల 96వేల 649 రూపాయలు ఆదాయం సమకూరింది. ఆలయ కార్యనిర్వాహణ అధికారి రవీందర్, అర్చకులు హరికృష్ణశర్మ, రామకృష్ణ శర్మ, సిబ్బంది లలిత, సంతోష్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మీసాల శ్రీనివాస్‌రావు, రాంచందర్‌లు తెలిపారు. జిల్లాకేంద్రంలోని డీఎస్‌ఏ స్విమ్మింగ్ పూల్ మైదానంలో ఈ ఎంపికలను నిర్వహించారు. 4-18 సంవత్సరాలు, ఆపైబడిన క్రీడాకారుల కోసం ఈ ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలో సుమారు 200లకు పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభకనబర్చిన 30మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి పవన్ కుమార్, రాజేందర్, స్కేటింగ్‌కోచ్‌లు గణేష్, సాయికుమార్, శంకర్, జయరాం, వంశీ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కమిషనర్ దిలీప్‌కుమార్

స్వచ్ఛతా హీ సేవా పోస్టర్లను ఆవిష్కరించిన మునిసిపల్ కమిషనర్

సుభాష్‌నగర్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): పట్టణప్రాంతాల్లో పరిశుభ్రత పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి ప్రభుత్వం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిందని నగర కమిషనర్ దిలీప్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి ప్రతీఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇంటిస్థాయిలో, సమాజస్థాయిలో మొక్కలు నాటడం చేపట్టాలని అన్నారు. నిజామాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ రవీంద్రసాగర్, డిప్యూటీ కమీషనర్ రవిబాబు, సానిటరి ఇన్స్‌పెక్టర్లు మహిపాల్, ప్రశాంత్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్ల గడువు పెంపు

సుభాష్‌నగర్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్ల గడువు సెప్టెంబరు 30 వరకు పొడగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లోని ప్రైమరీ హైస్కూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రాజెక్టులను తప్పనిసరిగా సెప్టెంబరు 30లోపు నామినేషన్లు నమోదు చేయాల్సిందిగా ఆయన సూచించారు. సెప్టెంబరు 21 నుంచి సెలవులు ఉన్నందున 20న ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్లు పూర్తిచేయాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తక్కువగా ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్లు నమోదు చేయడం జరిగిందని పొడగింపు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క పాఠశాల నామినేషన్లను పూర్తి చేయాలని కోరారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్‌ను సంప్రదించాలని కోరారు.

'విద్యార్థుల తల్లిద్రండులను మోసం చేసిన స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి'

సుభాష్‌నగర్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల తల్లిదండ్రులను మోసంచేస్తున్న కారుణ్యహైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కారుణ్య హైస్కూల్ ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేసి విలేకరుల సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎస్ఆర్ ఇంపల్స్ కార్పొరేట్ స్కూల్ పేరుతో కారుణ్య హైస్కూల్‌లో కొందరు అధికార పార్టీ వ్యక్తుల అండతో విచ్చలవిడిగా అడ్మిషన్లు చేపట్టారని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కార్పొరేట్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు చేసి ఫీజుల దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేకుండా పాఠశాల నడుపుతున్నారని అన్నారు. విద్యాశాఖలోని కొందరు అధికారులు పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వెంటనే పాఠశాల యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నిఖిల్, సాయికిరణ్, ప్రసాద్, వంశీ, రాజు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



యూరియా కోసం పాసుపుస్తకాలు లైన్‌లో ఉంచిన రైతులు

యూరియా వచ్చిందోచ్

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ కింద రైతన్నలు మండలంలోని ఆయా గ్రామాల్లో పంటలను సాగు చేశారు. ప్రస్తుతం రైతులు సాగు చేసిన పంటలకు యూరియా అవసరం ఉండటంతో రైతన్నలు యూరియా కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. పంటలకు చివరి డోస్ వేయడానికి యూరియా అవసరం ఉండటంతో రైతన్నలు ప్రతీ నిత్యం సహకార సంఘం, ప్రయివేట్ డీలర్ల దగ్గర యూరియా కోసం ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం సహకార సంఘానికి 444 బస్తాల యూరియ రాగా అధికారులు పోలీసుల పర్యవేక్షణలో పాసుపుస్తకానికి ఒక యూరియా బ్యాగ్ అందజేశారు.

నేడు అండర్-14, 17 వాలీబాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ఎల్లారెడ్డి,సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): నేడు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వాలీబాల్ అండర్ 14, 17 ఎంపిక కోసం పోటీలు నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డి ఎంఈవో లింగాపురం రాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల, కస్తూర్భాఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. ఈ పోటీలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని ఆసక్తి గల విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు నిఖిల్ ఫోన్ నెంబర్ 8919912071 సంప్రదించాలని తెలిపారు. అదే విధంగా 1 జనవరి 2012 రోజు లేదా తరువాత జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు.



కొడ్చిర ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పల్లె దవాఖాన)

నేటి నుంచి స్వస్త్‌నారి - స్వశక్తి పరివార్ అభియాన్

మద్నూర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి గాంధీ జయంతి వరకు స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి మండలంలోని ఎన్‌బూర, లచ్చన్, కోడిచ్చిర, మద్నూర్ ఏ, బి.మేనూర్ అయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మహిళలకు ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటి బాధ్యతలు చక్కబెట్టడమే పరమావధిగా పనిచేస్తుంటారు మహిళలు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి మళ్లీ నిద్రకు ఉపక్రమించేవరకు వారు శ్రమిస్తూనే ఉంటారు. కుటుంబ అలన, పాలనపై దృష్టి పెట్టే క్రమంలో తమ ఆరోగ్యంపై శ్రద్ధచూపారు. ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు తాత్కాలికంగా మందులు వేసుకుని సరిపెట్టుకుంటారు. కానీ ఈ క్రమంలో వారికి సోకుతున్న దీర్ఘకాలిక వ్యాధుల గురించి పట్టించుకోరు. ఫలితంగా అవి ముదిరి వారి ప్రాణాలను హరిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం 2023 మార్చి 8న ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రారంభించి పరీక్షలు నిర్వహిస్తూ చికిత్సలు అందిస్తుంది. మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్న లక్ష్యంతో తాజాగా కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి అక్టోబర్ 2 వరకు 15 రోజులపాటు స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతుంది. కార్యక్రమంలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తుంది. ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆరోగ్య మందిరాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వైద్య శాఖ ఏర్పాట్లు చేస్తున్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఆగ్రోస్ చైర్మన్



పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న కాసుల

బాన్సువాడ టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మహేష్‌కుమార్‌ను ఆయన శాలువా కప్పి సత్కరించారు.

బీర్కూర్ విండో అధ్యక్షుడిగా రాములు బాధ్యతల స్వీకరణ

బీర్కూర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ సహకార సంఘం నూతన ఇంచార్జి అధ్యక్షుడిగా ఇంగు రాములు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇంగు రాములును నియమిస్తూ డీసీవో రాంమోహన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఈవో విఠల్ తెలిపారు.

గోడప్రతుల ఆవిష్కరణ

బాన్సువాడటౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ యాత్ర దానం టూర్ ప్యాకేజీకి సంబంధించిన గోడప్రతులను మంగళవారం సబ్‌కలెక్టర్ కిరణ్మయి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సరితాదేవి, బసంత్, రాజారాం, జగదీశ్ ఉన్నారు.

నేడు ప్రజాపాలన దినోత్సవం

బాన్సువాడటౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం 8గంటలకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

పిట్లం, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హస్నాపూర్‌కు చెందిన నాయకులు భాస్కర్ తల్లి, అదే గ్రామానికి చెందిన శివకుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావ్ పరామర్శించారు. చిన్నకొడప్‌గల్ లోని సీనియర్ నాయకులు గుండారెడ్డి మరణించడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హన్మండ్లు, విండో చైర్మన్ శపథంరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు వెంకటొరెడ్డి, అశోక్, చంద్రశేఖర్, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో బాన్సువాడ అతిథిగృహం



బాన్సువాడలో నిజాంకాలంలో నిర్మించిన అతిథి గృహం ఇదే

బాన్సువాడటౌన్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): నిజాం నవాబుల కాలంలో నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టుకుంది. ప్రధాన కాల్వల పరిరక్షణకు మహమ్మద్‌నగర్, బాన్సువాడ, జలాల్‌పూర్ గ్రామాలలో అతిథి గృహాల నిర్మాణం చేపట్టారని పెద్దలు చెప్తున్నారు. నాటి కట్టడాలు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్నిచోట్ల అతిథి గృహాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాలలో గల పాఠశాలల్లో ఉపాధ్యాయలు విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని బూర్గుపల్లి, సముందర్ తండా గ్రామాల్లో పాఠశాలలను మంగళవారం ఎంఈవో తనిఖీచేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్న బోధనను పరిశీలించారు. దీంతో పాటుగానే తరగతుల వారీగా విద్యార్థుల శక్తి సామర్థ్యాలు పరిశీలించారు. బోధన సరళీకృతంగా ఉంటే విద్యార్థులకు తొందరగా అర్థమవుతుందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న బేస్‌లైన్ పరీక్షలను విద్యార్థులు రాసే విధానాన్ని పరిశీలించారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

మద్నూర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని గురుకుల పాఠశాల కవి వెంకట్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యాశాఖ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులను ప్రదానం చేశారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ, కోకో వాలీబాల్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొనడానికి 300లకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మండ్లు స్వామి, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల దాతగా నిలిచి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు శివరాం వైస్ చైర్మన్, భీమావు ప్రిన్సిపాల్ గంగా కిషోర్, పీడీ, పీఈటీలు జాదవ్‌గణేష్, భుజంగ్, కాశీరాం, ప్రవీణ్‌రెడ్డి, నాగరాజు, మౌనిక, మారుతి, మాధురి, రాజేందర్, మండల వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

- వాగుపై వంతెన నిర్మాణానికి నిధుల మంజూరుపై గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకుల హర్షం
- సీఎం, జుక్కల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విఠల్‌వాడీ సమీపంలో గల వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరుపై గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. తాము ప్రభుత్వానికి, సీఎం రేవంత్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్‌లకు రుణపడి ఉంటారని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్‌టీ సెల్ అధ్యక్షుడు పవార్ జాగూర్‌నాయక్ అన్నారు. ఇటీవల భారీవర్షాలకు గ్రామశివారు ప్రాంతంలోని వంతెన కూలిపోగా స్పందించిన ఎమ్మెల్యే ఈజీఎస్ నిధుల నుంచి వంతెన నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు. దీంతో మంగళవారం ఉదయం వంతెన నిర్మించే ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జాగూర్ నాయక్ మాట్లాడుతు తమ సమస్య గత కొన్ని సంవత్సరాలుగా ఉండగా గతంలో ఎవరూ తమ సమస్యను పరిష్కరించలేదని, ఇటీవల వర్షాలకు వంతెన తెగి రాకపోకలకు అంతరాయం కలుగడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడంతో వంతెన నిర్మాణానికి 50లక్షలు నిధులు మంజూరుచేసి తమకు శాశ్వతంగా పరిష్కారం చూపారన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు దిలీప్, బాల్‌గిరి పటేల్, సురేష్, శంకర్, గంగారెడ్డి, రమేష్ జాగూర్, బన్సీ, బాబు, చందర్ నాయక్, ఏబీఎస్ఎస్ మండల అధ్యక్షులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి



స్టార్‌లను పెడుతున్న సీపీ సాయిచైతన్య

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి లభించింది. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ఏఎస్సై నుంచి ఎస్సైలుగా పదోన్నతి పొందిన ఇద్దరిని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అభినందించారు. గత కొంతకాలంగా పదోన్నతి కోసం ఎదురు చూస్తున్న ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఏఎస్సై బాలశౌరిరాజు, దయాల్‌సింగ్‌లు ఎస్సైలుగా పదోన్నతి పొందారు. బాలశౌరిరాజు ట్రాఫిక్ ఏసీపీలో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించనున్నారు. దయాల్‌సింగ్ నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి నిర్మల్ జిల్లాకు బదిలీ చేస్తూ పదోన్నతి కల్పించారు. వీరికి పోలీస్ కమీషనర్ సాయిచైతన్య స్టార్‌లను అందజేశారు.

వెల్నెస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ



హెల్మెట్లను పంపిణీ చేస్తున్న సీపీ

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):వెల్నెస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వంద హెల్మెట్లను వెల్నెస్ ఆసుపత్రి సిబ్బంది పోలీసు సిబ్బందికి సీపీ సాయి చైతన్య చేతుల మీదుగా అందజేశారు. జిల్లా కేంద్రంలోని వెల్నెస్ ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం ఆసుపత్రి యాజమాన్యం హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీ సాయి చైతన్య హాజరై, హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్లు ధరించి వాహనాలు నడపాలని అన్నారు. వాహనదారులు ప్రమాదానికి గురైనప్పుడు హెల్మెట్ లేకపోవడంతో తలకు బలమైన గాయాలై చనిపోతున్నారని అన్నా రు. ద్విచక్ర వాహనదారులు అనుకోని ప్రమాదానికి గురైనప్పుడు తమ ప్రాణాలు రక్షించుకోవడానికి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు.ఈకార్యక్రమంలో వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం తాళ్ల సుమన్‌గౌడ్, బోదు అశోక్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, ఆర్ఐ వినోద్, ఎస్సై వంశీకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ తైక్వాండో పోటీలలో విజయ్ పాఠశాల విద్యార్థులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ తైక్వాండో పోటీలలో విజయ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఏషియన్ ఓపెన్ అంతర్జాతీయ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలో 10వ తరగతి చదువుతున్న నివేదిక అండర్-17 విభాగంలో, 7వ తరగతి చదువుతున్న సాయితేజ అండర్-12 విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాలను సాధించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు శుక్రవారం నుంచి సోమవారం వరకు జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా 9 దేశాలు పాల్గొన్న ఈ పోటీలలో విజయ్ స్కూల్ విద్యార్థులు రజత పతకాలు సాధించడం పట్ల పాఠశాల వ్యవస్థాపకురాలు అమృతలత, అకాడమిక్ డైరెక్టర్ వసంత అభినందించారు.

శుద్ధ మంచినీటి అందజేత

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రీయ స్వయం సేవక్ శతాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని శుద్ధ మంచినీటిని అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ కాలనీలోని విశ్వహిందు పరిషత్ కార్యాలయంలో విభాగ్ ప్రచారక్ వెంకటశివకుమార్, విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణలు శుద్ధనీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శతాబ్ధి ఉత్సవాల్లో భాగంగా బస్తీలలో వివిధ కార్యక్రమాలను చేపట్టడంలో భాగంగా శుద్ధ మంచినీటిని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, జిల్లా కార్యదర్శి దయానంద్, ఆనంద్, నాంపల్లి శేఖర్, దాత్రిక రమేష్, నిఖేష్, సుధీర్, వాటర్‌ప్లాంట్ ప్రొప్రైటర్ నాగభూషణం పాల్గొన్నారు.

తండాలో ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డుపై నిరసన తెలుపుతున్న హనుమాన్ తండా వాసులు

మోపాల్,సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):తండా ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నా తండాలో మాత్రం సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని మండలంలోని హనుమాన్ తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రోడ్డుపై నిలబడి నిరసన తెలియజేశారు. తాండా ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నా తండాలో నీటి సమస్య, రోడ్డు సమస్యతో పాటు అనేక సమస్యలతో సతమతమవుతున్నామని వివరించారు. ఎన్నికల సమయంలో నాయకులు ఓట్ల కోసం ఇక్కడికి వస్తారు తప్ప తాము ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం పట్టించుకునే వారే కరువయ్యారని వారు మండిపడ్డారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్డంతా బురదమయంగా మారిందని అన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే భయంకరంగా ఉందన్నారు. గర్భిణులు, వృద్ధులు నిజామాబాద్ నగరానికి రావడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏ అధికారి కూడా స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తండాలో తాగు నీటి సరఫరా సరిగా లేక పోవడం వల్ల బావులు, ట్యాంకర్ల నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నామని వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాము ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

ధర్పల్లి డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ధర్పల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి, కెమిస్ట్రీ అధ్యాపకురాలు శారధ మాట్లాడుతూ.. ఓజోన్ పొర పరిరక్షణకై క్లోరో ఫ్లోరో కార్బన్‌ల వాడకాలను తగ్గించాలని పేర్కొన్నారు. ఓజోన్ పొర వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఓజోన్ పొరను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, రవిరాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

విమోచన ఉద్యమంలో మోర్తాడ్ వాసులు



మోర్తాడ్‌లో రజాకార్లను ఈ బురుజుపై నుంచి ఎదుర్కొన్న ఉద్యమకారులు

మోర్తాడ్, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి) : నిజాంనవాబు కర్కశపాలనకు చరమగీతం పాడేందుకు దేశ స్వాతంత్ర్యం కోసం అగ్రబాగాన నిలిచి పోరాడిన ఇందూరు బిడ్డలు తమ పేరును చరిత్ర పుటల్లోకి సువర్ణ అక్షరాలతో లిఖించుకున్నారు. తెలంగాణ విమోచనోద్యమంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడి జైలు శిక్ష అభినుభవించిన వారిలో అత్యధికులు నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ ప్రాంత వాసులే కావడం గమనార్హం. మోర్తాడ్‌కు చెందిన సోషలిస్టు లింబాగిరి, దుత గంగారాంలు రజాకార్లకు ఎదురొడ్డి పోరాడారు. ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున యువకులను సమీకరించి కర్రసాము నేర్పించారు. ఈ ప్రాంతానికి చెందిన చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి కూడా విమోచన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉద్యమానికి ఆర్థిక సహయం చేసి ప్రజల మన్ననలు అందుకున్నారు. పాలెం గ్రామానికి చెందిన బద్దం చిన్నారెడ్డి విమోచన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 1947లో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర విమోచన దినోత్సవంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. చిన్నారెడ్డి సేవలకు గుర్తింపుగా 1973లో ప్రభుత్వం తామ్రపత్రం ఇచ్చి ఆయనను సన్మానించింది. తెలంగాణ విమోచన ఉద్యమంలో రజాకార్లతో పోరాడిన వారిలో మోర్తాడ్ మండలానికి చెందిన రాజమల్లారెడ్డి(మోర్తాడ్), ముస్కు నారాయణరెడ్డి((సుంకెట్), బోగ చిన్నయ్య, అంబల్ల నర్సింలు, తిరుపతి రామనుజం, రిక్క గంగారాం, సడాక్ రాములు వీరందరు మోర్తాడ్ వాసులే, లోక గోపాల్‌రెడ్డి(దర్మోరా), శెట్‌పల్లికి చెందిన నాయిబాలయ్య, రాజలింగం, బద్దం లింగారెడ్డి, నాయి సాయన్న ఉన్నారు. ఇలా ఉద్యమంలో పాల్గొని త్యాగాలు, బలిదానాలు చేసి చరిత్ర పుటల్లో ఎక్కిన వారు కొందరైతే చరిత్రకు అందని వారు మరెందరో ఉన్నారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో, మొన్నటి విమోచన ఉద్యమంలో 1969 ప్రత్యేక ఉద్యమంలో అగ్రభాగాన ఉండి ప్రాణత్యాగాలు చేసిన త్యాగాల గడ్డ మోర్తాడ్ చరిత్రలో తనకు ఒక పేజీ కేటాయించుకుంది.

● అంబల్ల నర్సింహులును చంపాలని దాడి చేసిన జంగ్ మహబూబ్

నిజాంపాలనకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న రోజులలో మోర్తాడ్‌కు చెందిన ఆర్యసమాజ్ నాయకుడు కొండలక్ష్మణ్ బాపూజీ అనుచరుడు అంబల్ల నర్సింహులును హత్య చేయాలని జంగ్ మహబూబ్ అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. అంబల్ల నర్సింహులు ఆధ్వర్యంలో అనుచరులు నిజాంకు వ్యతిరేకంగా రజాకార్లను ఎదుర్కొనేందుకు కర్రసాములను యువకులకు నేర్పించేవారు. దీనిని జీర్ణించుకోలేని ముస్లీంలు అంబల్ల నర్సింహులును చంపాలని మహాదేవుని గుడి వద్ద కత్తితో దాడి చేశాడు. నర్సింహులు తప్పించుకునేందుకు చెయ్యి అడ్డు పెట్టగా చెయ్యిపై కత్తితో గాయపరిచారు.ఈవిషయం తెలిసి నర్సింహులు అనుచరులు బోగ చిన్నయ్య, సడాపు రాములు, కర్రలు పట్టుకొని రావడంతో దాడి చేసిన జంగ్ మహబూబ్ పారిపోయాడు. అంబల్ల నర్సింహులును వెంటనే దేశ్‌ముక్ గడ్డం గంగారెడ్డి తన వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. జంగ్‌మహబూబ్‌పై వేసిన కేసును స్వాతంత్ర్య సామరయోధుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ వాదించారు. ఇదే కేసును స్థానిక దేశ్‌ముఖ్ రాజేశ్వర్ రెడ్డి కూడా వాదించారు. చివరకు అంబల్ల నర్సింహులుకు జైలు శిక్ష పడడంతో నిజామాబాద్‌లోని ఖిల్లా జైలుకు తరలించారు. అదేసమయంలో 15 నెలలు జైళ్లో ఉండి పోలీస్ చర్య జరగడంతో ఆయన విడుదల అయ్యారు.

ఝాన్సీలక్ష్మీబాయికి సమకాలికుడు రాజారుక్మారెడ్డి మనోడే

మోర్తాడ్ జమీందార్‌కు కొంత సైన్యం పీరంగులు, గోల్కొండ నవాబు తానిషా పాలనలో ఈయన జమీందారులుగా కొనసాగారు. మోర్తాడ్ జమీందర్ కింద 50కిపైగా గ్రామాలు ఉండేవి. 1957లో నిజాం కర్కశ పాలనలో ఉంటూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కులదొయ్యడానికి తొలిభారత స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించిన జమీందర్ గడ్డం రుక్మారెడ్డి మోర్తాడ్ వాస్తవ్యులే. 1830లో జన్మించిన రుక్మారెడ్డి ప్రథమ స్వాతంత్ర్య ఉద్యమనాయకురాలు ఝాన్సీలక్ష్మీబాయికి సమకాలీకులు. 30ఏళ్ల వయస్సులో కౌలాస రాజు దిలిప్‌సింగ్‌తో కలిసి మహరాష్ట్రలో ఎన్నో పోరాటాలు చేశారు. ఈ క్రమంలోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా రుక్మారెడ్డితో పాటు పోరాడిన కౌలాసరాజు జమీందరీ తనం కోల్పోయారు. అప్పటి స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించిన రుక్మారెడ్డిని కఠినంగా శిక్షించాలంటు బ్రిటిష్ ప్రభుత్వం నిజాం నవాబును ఆదేశించింది. దీంతో రుక్మారెడ్డిని ఇనుప సంకెళ్లతో బంధించి అనేక రకాలుగా హింసించారు. అంతటితో ఆగకుండా రుక్మారెడ్డి తండ్రి జమీందర్ నర్సింహరెడ్డి ఆధీనంలో ఉన్న భూములు, గ్రామాలను నిజాం ప్రభుత్వం తగ్గించింది.

బోధన్: నేడు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, బోధన్ ప్రభారి కందగట్ల రాంచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, సీనియర్ నాయకులు కొలిపాక బాలరాజు, గొడుగు ధర్మపురి, గుంత గంగాధర్, అరవింద్, పవన్ కుమార్, సందీప్, శివ రాజ్, శ్రీనివాస్, స్వప్నిల్, శ్రీకాంత్, గౌతంలు పాల్గొన్నారు.

విలీనం కాదు విమోచనం కాదు ముమ్మాటికి విద్రోహ దినమే

తెలంగాణలో సెప్టెంబర్ 17 విలీనం కాదు విమోచనం కాదు ముమ్మాటికి విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీపాషా బేగం, పోశెట్టి, నాగేశ్వర్, గౌతం, సలీం, ఖాజా, శంకర్, యాదమ్మ, లక్ష్మి, పద్మ, పాల్గొన్నారు.

నిజామాబాద్‌కల్చరల్:తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పాత్ర ఎంతో కీలకమైనదని ఉద్యమం లో ముందు వరుసలో ఉన్నది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు.

విమోచన పోరులో వీరులెందరో...

(5వ పేజీ తరువాయి)

చేసేవారు. దేశవ్యాప్తంగా ఈ జైలుకు ఆరోజుల్లో పేరొచ్చిందంటే అప్పట్లో జైలులో ఎంత కిరాతకంగా హింసించేవారో తెలియజేస్తుంది. 1947 ఆగస్టు 15న నిజాం నిషేధ ఆజ్ఞలను ఉల్లంఘించి జాతీయ జెండా ఎగరవేయాలని ఇచ్చిన పిలుపుకు అనేక మంది యువకులు జెండాలు ఎగరవేయగా వారిని రజాకార్లు, నిజాం పోలీసులు బంధించి జైల్లో హింసించారు. 1948 జనవరి 11న రాత్రి సమయాల్లో నిజామాబాద్ జైలులో దాశరథి కృష్ణమాచార్యులు వట్టికోట అళ్వార్ స్వామి,విఠల్‌రెడ్డి,బ్రహ్మయ్య తదితర 150 మంది పోరాట యోధులతో జైలు కిక్కిరిసింది. వీరిపై ఎవరూ ఊహించని రీతిలో దాడులు చేశారు. ఈ విషయం అప్పట్లో తెలంగాణ ప్రాంతమంతా తెలియడంతో అన్ని పత్రికలు ఈ సమాచారాన్ని ముద్రించాయి. ఆ తర్వాత జైలుకు ఇత్తే అదుల్ ముస్లీమన్ కార్యకర్తలను పోరాట యోధులు ఉన్న బ్యారెక్‌లో ఉంచగా వారు వందేమాతరం ఆలపించ వద్దని అభ్యంతరం తెలిపిన అందరూ వందేమాతర గీతం ఆలపించ డంతో వారిని ముస్లీమన్ కార్యకర్తలు దారుణంగా కొట్టారు. ఆ తర్వా త పోరాట యోధులపై పోలీసులు, జైలు వార్డెన్ దాడులు చేయ డంతో వారంతా తీవ్ర గాయాలపాలయ్యారు. దేశవ్యాప్తంగా ఈ దాడులను ఖండించి ఈ జైలును రాజకీయ ఖైదీల బొందగల గడ్డగా పిలిచారు.

● ఈ ప్రాంతంలో ఎందరో పోరాట యోధులు...

తెలంగాణ విమోచన పోరాటంలో ఎంతో మంది నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు పాల్గొన్నారు. నగరంలోని గాజుల్‌పేట్‌కు చెందిన బెలాల్ మానిక్‌రెడ్డి ఆర్యసమాజ్‌లో యువకులకు కరాటేతో పాటు కర్ర సాము, నాటు తుపాకీ వాడకం, బాంబుల తయారీ లాంటి విద్యలు నేర్పారు. అదే విధంగా హైదరాబాద్‌కు చెందిన మోదాని రాధాకిషన్ నిజామాబాద్‌లో స్థిరపడగా తెలంగాణ విమోచన పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. అప్పట్లో నగరంలోని గాంధీచౌక్ ప్రాంతంలో యజ్ఞం నిర్వహిస్తున్న రాధాకిషన్ మోదానిపై దాడి చేయగా ఆయన అమరుడయ్యాడు. ఆయన స్మారకంగా నగరంలో ఒకరోడ్‌కు రాధాకిషన్ మార్గ్ అనే నామకరణం చేశారు. అదే విధం గా మోపాల్ మండలం సిర్పూర్‌కు చెందిన సిర్పూర్కర్ దత్తాత్రేయ రావు 1935లో ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరి బ్రిటీష్ వారితో పోరాటం చేసి ఆ తర్వాత నిజాంతోనూ పోరాటంలో పాల్గొ న్నారు. మిఠాయి గంగారాం అనే పోరాట యోధుడు తన వృత్తిని వదిలేసి తెలంగాణ విమోచనంలో పాల్గొన్నారు. త్రయంబకరావు పాటక్ తన భార్య గాజులను అమ్మేసి తెలంగాణ పోరాటం కోసం బాంబులను తయారు చేయించాడు.1952లో పోలీసులు రాములును కాల్చి చంపా రు. మోర్తాడ్ మండలం వడ్యాట్ గ్రామానికి చెందిన కెవి గంగాధర్ నిజామాబాద్‌లో ఆర్యసమాజ్‌ను విస్తరించేందుకు కృషి చేశారు. నల్ల రుక్మారెడ్డి నిజామాబాద్‌లో ఆర్యసమాజ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేసి నిజాంకు వ్యతిరేకంగా అప్పట్లో బొంబాయిలో పత్రికలు ప్రింట్‌చేయించి రైలుమార్గం ద్వారా ఇక్కడికి తెప్పించి పంచిపెట్టారు.

● అమరుల స్థూపం...

హైదరాబాద్ స్టేట్ సంస్థానం పరిధిలో ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులకు జ్ఞాపకార్థంగా నగరంలోని గాంధీచౌక్ ప్రాంతంలో అమరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ ప్రాంతానికి నిజాం నుంచి విముక్తి లభించిన సందర్భంగా అమరులైన వారిని స్మరిస్తూ ఈ స్థూపాన్ని ఏర్పాటు చేశారు. 2008 సెప్టెంబర్ 17న అమరవీరుల స్థూపానికి షష్ఠిపూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



రూరల్ ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు సుమన్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ కలిశారు. జిల్లా కేంద్రంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేను కలిసి ఉద్యోగ సమస్యలను విన్నవించారు. జిల్లాలో వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలు, అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి త్వరలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు సుమన్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని కార్యాలయంలో కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డిని కలిసి ఉద్యోగ సమస్యలను విన్నవించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్షుడు జాఖీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఓప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన ఇంజనీర్స్‌డే కార్యక్రమంలో ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. సాంకేతికంగా దేశాభివృద్ధికి పునాదులు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గంజి రమేష్, రంజిత్‌సింగ్, గిరిష్‌కుమార్, గౌరీ శంకర్, వీరబ్రహ్మం,గోవర్ధన్,సూర్యప్రకాష్, రాజశేఖర్, వినోద్‌పవార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులా?

● ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):ప్రజాపాలన అని చెబుతూ సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులా అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ప్రశ్నించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడి కార్మికుల సమస్యలు విన్నవించుకోవ డానికి ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేయడం ఎక్కడికక్కడ నిర్బంధించడం ప్రజాపాలన అనిపించుకుంటుందా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాములు, అబ్దుల్ ముజీబ్, కృష్ణవిఠల్, మల్లేష్, శంకర్, ఇమ్రాన్‌ఖాన్, మహ్మద్ అలీ, మహ్మద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో సమస్యలు తీర్చండి

● వినతి పత్రం అందజేసిన కాలనీ వాసులు

ఇందల్వాయి,సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి):మండలంలోని నల్లవెల్లి గ్రామంలో 12వ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి అశోక్‌కు వార్డు సభ్యులు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీంతో మురుగు నీరు చేరి దోమలు, ఈగలు ఎక్కువ అయ్యాయని కాలనీ వాసులు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీంతో కార్యదర్శి అశోక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నీరడి గంగాధర్, అసధి మురళి, మందుల లింగం, మందుల సాయి కుమార్, మందుల పోషాలు, మందుల నవీన్ తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

మోపాల్ తహసీల్దార్‌గా రేఖ

మోపాల్,సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మోపాల్ మండల తహసీల్దార్‌గా రేఖ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ రామేశ్వర్ సెలవులపై వెళ్లారు. అతని స్థానంలో కామారెడ్డి జిల్లా దోమకొండ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న రేఖ పదోన్నతిపై మోపాల్ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.

బాధ్యతాయుతంగా పని చేస్తేనే మంచి ఫలితాలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):కళాశాలలో అందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్ పూర్తికాని కళాశాలలు ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థుల యుడైస్, ఆపార్ పిన్ నెంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చేరేవారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని అన్నారు. ప్రతి కళాశాలలో స్లిప్ టెస్టులు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్యాబోధన చేయాలన్నారు. నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, వార్షిక, ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

(5వ పేజీ తరువాయి)

నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు, తదితర ప్రముఖుల ఫోటోలను ఏర్పాటు చేశామన్నారు. భైరంపల్లి ఘటన పరకాల మరణకాండ, బ్రిటిష్ సైన్యంపై తిరుగుబాటు, వందేమాతరం ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, ఆపరేషన్ పోలో వంటి ప్రధాన ఘట్టాలను వివరించే ఫోటోలు ప్రదర్శనకు ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 18 వరకు కొనసాగుతుందన్నారు. హైదరాబాద్ లిబరేషన్ డే వేడుకల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి, మహిళా శిశుసంక్షేమ అధికారి రసూల్‌బీ, పోస్టల్ శాఖ అధికారులు జనార్ధన్‌రెడ్డి, జిల్లా యువజన శాఖ అధికారి శైలి బెల్లాల్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల పడిగాపులు

(5వ పేజీ తరువాయి)

బస్తాలను సొసైటీ సిబ్బంది ఇస్తున్నారు. అయినాకూడా రైతులకు సరిపోకపోవడంతో పెద్ద సంఖ్యలో సొసైటీ గోదాంలకు తరలివస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎరువుల కొరత లేకుండా చూడాలని ఆయా గ్రామాల రైతులు అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు సొసైటీ పరిధిలోని రైతులకు 22వేల బస్తాల యూరియాను సరఫరా చేశామని సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి తెలిపారు. కొంత మంది రైతులు తీసుకున్న యూరియాను ఇతర ప్రాంతాల్లో ఉన్న వారి బంధువులకు పంపిస్తున్నారని దీంతో యూరియా కొరత ఏర్పడుతుందని అన్నారు. రైతులు సమన్వయంతో ఉండి యూరియాను తీసుకెళ్లాలని కోరారు. రైతులకు సరిపడేంత యూరియాను ఉన్నతాధికారులతో మాట్లాడి తెప్పిస్తున్నామని అన్నారు. యూరియా కొరత లేదని రైతులు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఎస్సారెస్పీకి లక్షా 58వేల ఇన్‌ఫ్లో

(5వ పేజీ తరువాయి)

ఎగువ ప్రాంతాల నుండి భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని ప్రాజెక్టు నీటి మట్టాన్ని తగిస్తున్నారు. ప్రాజెక్టు నుండి ఎస్కేప్ గేట్ల ద్వారా గోదావరిలోకి 4వేల క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 6వేల క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 4వేల క్యూసెక్కులు, సరస్వతి కాలువ ద్వారా 800 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువ ద్వారా 200 క్యూసెక్కులు ఆవిరి రూపంలో 700 క్యూసెక్కులు, అలీసాగర్ ద్వారా 180 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 1089.70 అడుగుల 75 టీఎంసీల నీటి నిల్వ ఉంది. జూన్ 1వ తేదీ నుండి ప్రాజెక్టులోకి 427 టీఎంసీల వరద నీరు చేరగా, ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా, ప్రధాన కాలువ ద్వారా 357 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఈఈ తెలిపారు.

కామారెడ్డి రోడ్డును బాగు చేయించిన వీడీసీలు



మొరం పోయిస్తున్న వీడీసీ సభ్యులు

సిరికొండ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మండలం కొండాపూర్ అడవిలో పాడైన రోడ్డును వీడీసీ సభ్యులు మంగళవారం మొరం పోయించి బాగు చేయించారు. శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వరదలు వచ్చి రోడ్డు కోతకు గురైంది. దీనివల్ల కామారెడ్డి, భీంగల్ బస్సులను నిలిపివేయడంతో కొండాపూర్ ప్రజలు ఇబ్బంది పడ్డారు. వీడీసీ సభ్యులు స్పందించి రోడ్డుపై మొరం పోయించి వాగు చేశారు. రోడ్డు బాగు చేశామని కామారెడ్డి డిపోకు సంబంధించిన బస్సులను నడిపించాలని మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రమేష్, సభ్యులు నర్సయ్య, సుభాష్, కళ్యాణ్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

●తండా రోడ్డును బాగు చేయించిన బంజారా సేవా సంఘం సభ్యులు

మండలంలోని పాకాల వెళ్లే దారి నుండి బాల్‌రాజ్ నాయక్, సుభాష్‌నాయక్ తాండాల మధ్య వరదలకు దెబ్బతిన్న రోడ్డును బంజారా సేవా సంఘం సభ్యులు మంగళవారం మొరం పోసి బాగు చేయించారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ఈరోడ్డును బాగు చేయించారు.ఈకార్యక్రమంలో బంజారా సంఘం మండలఅధ్యక్షుడు రూప్‌సింగ్ నాయక్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

వరద నష్టాన్ని తీర్చండి

ఇందల్వాయి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇందల్వాయి పెద్ద గచ్చు కాలువ వరద నష్టాన్ని తీర్చాలని కోరుతూ ఇందల్వాయి గ్రామ పెద్దలు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పెద్ద గచ్చు కాలువ పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వరద నష్టాన్ని అంచనా వేసి నివేదికను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, సొసైటీ చైర్మెన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ చైర్మన్ గోపాల్, సాయందర్, జితేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

దేవి	: లిటిల్ హార్ట్స్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్	: మిరాయి (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్	: కొత్త లోక (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్	: కిష్కింధపురి (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్ర్కీన్-1	: మిరాయి (11.00, 10.30) :కిష్కింధపురి (1.55,7.30)
	: డెమన్ స్లయర్ (ఇంగ్లీష్)(4.30)
స్ర్కీన్-2	: లిటిల్ హార్ట్స్ (11.00) : మిరాయి (1.30,4.30)
	: కొత్తలోక (7.30) : డెమన్ స్లయర్ (ఇంగ్లీష్)(10.30)
స్ర్కీన్-3	: డెమన్ స్లయర్ (ఇంగ్లీష్)(10.30)
	: కొత్తలోక (1.30) : లిటిల్ హార్ట్స్ (4.30,10.30)
	: మిరాయి (7.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్ర్కీన్-1	: లిటిల్ హార్ట్స్ (10.20, 1.05)
	: మిరాయి (3.50, 7.15, 10.40)
స్ర్కీన్-2	: మిరాయి (10.00, 1.25)
	: డెమన్ స్లయర్ (ఇంగ్లీష్) (4.50)
	: లిటిల్ హార్ట్స్ (8.05, 10.50)
స్ర్కీన్-3	: డెమన్ స్లయర్ (ఇంగ్లీష్) (10.10, 1.25, 7.25)
	: కిష్కింధపురి (4.40, 10.40)
స్ర్కీన్-4	: కిష్కింధపురి (10.50)
	: ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (ఇంగ్లీష్) (1.35, 7.35)
	: కొత్తలోక (4.30, 10.30)

బిస్కెట్ (10గ్రా.)	ఆర్నమెంట్(10గ్రా.)	వెండి(10గ్రా.)
రూ.1,15,000	రూ.1,06,100	రూ.1370

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.260	రూ.280
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.265	రూ.285